తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
23 అక్టోబర్ 2024
పేజీలు : 08




# గాజర్ల అశోక్‌కు సముచిత స్థానం దక్కేనా..?

### విప్లవోద్యమం నుండి రాజకీయాల్లోకి..

విప్లవోద్యంలో 25 ఏళ్ళు పనిచేసిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అప్పట్లో ప్రకటించింది. ఈ తరుణంలోనే పరకాల నుంచి బలమైన బీసీ అభ్యర్థిగా మావోయిస్టు పార్టీ చర్చల ప్రతినిధి గణేష్ స్వయాన సోదరుడు అయిన గాజర్ల అశోక్ (ఐతు) పేరును పీసీసీ నుండి ఏఐసీసీ వరకు పరిశీలించింది. గాజర్ల అశోక్ ను పార్టీలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కూడా అశోక్ కు టికెట్ ఇస్తే ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రభావం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని రేవంత్ దృష్టికి అప్పట్లో తీసుకెళ్లారు. పరకాల నుంచి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు. ఇదే సమయంలో అనూహ్యంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది.



- ఎదురు చూస్తున్న అభిమానులు, సన్నిహితులు..
- కార్పోరేషన్ పదవి, లేదా జిల్లా పార్టీ పగ్గాలు అందే అవకాశం..
- జయశంకర్ జిల్లా కాంగ్రెస్ లో జోరుగా





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో 'గాజర్ల అశోక్'కు సముచిత స్థానం దక్కేనా.. అని ఆయన అభిమానులు, సన్నిహితులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.. దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి పోలీసులకు లొంగిపోయి, స్వేచ్ఛా జీవితం గడుపుతున్న గాజర్ల అశోక్ అలియాస్ ఐతు మొట్టమొదటిసారిగా రాజకీయాలవైపు అడుగులు వేశాడు.. ఎన్నికల ముందు అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.. అప్పటి నుండి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు.. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధినేత టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అశోక్ ను నియమించారు.. అసెంబ్లీ, ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు అశోక్ విశేష కృషి చేసి, అందరి మన్ననలు పొందారు.. అయితే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ మిగతా 2లో..

ముస్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా మరిపెడ నుండి మహబూబాబాద్ రోడ్డు, రాజీవ్ విగ్రహం, కార్గిల్ చౌరస్తా, మాకుల పెద్ద చెరువు, డోర్నకల్ గొల్ల బజార్, టీచర్స్ కాలనీ, ముత్యాలమ్మ గుడి రోడ్డు, భగత్ సింగ్ విగ్రహం సెంటర్, బతుకమ్మ పార్క్‌లలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించుటకు అవసరం ఉన్నచోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, సానిటేషన్ నిర్వహించాలని సూచించారు.పన్నుల వసులు లక్ష్యం పూర్తి చేయాలని, తద్వారా పట్టణాల అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం తడి చెత్త, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటస్వామి, నరేష్ రెడ్డి, డి.ఇ లు సంబంధిత సిబ్బంది ఉన్నారు.



## రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ఓ సామాన్యుడు

**కొత్తగూడ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి ఎక్కడో ఒకచోట ప్రమాదాలతో మరణించిన సంఘటనలు చాలా ఉన్నాయి.ప్రమాదలను దగ్గరగా చూసిన ఓ సామాన్య వ్యక్తి తనవంతు బాధ్యతగా లడయిగడ్డ నుండి లక్ష్మీపురం రోడ్డు మూలమలుపులో నిరంతరం ప్రమాదాలు జరగడం గమనించి ఆ ప్రదేశాన్ని డోజర్ సహాయంతో చెట్లను తొలగిస్తూ ప్రమాదాలను నివారించే దిశగా ఓ సామాన్య వ్యక్తులు ప్రయత్నమే అందరినీ ఆలోచించే దిశగా అడుగులు వేసింది. అందరికీ ఆదర్శంగా నిలిచిన పత్తిపాక వెంకన్న ఆటో డ్రైవర్, పులుసం సారంగపాణి లను స్థానిక గ్రామస్తులు అభినందించారు.



# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలి
- రామప్పకు యూనోస్కో గుర్తింపు రావడం కోసం ప్రొఫెసర్ పాండు రంగారావు కృషి మరువలేనిది
- రామప్ప నందు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క




**ములుగు,వెంకటాపూర్(రామప్ప), అక్టోబర్22 (జనంసాక్షి):** రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు.మంగళవారం రోజున వెంకటాపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప లో మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రామ్,యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 గత నాలుగు రోజులుగా నిర్వహిస్తుండగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ (డబ్ల్యూహెచ్వి) 2024 ను ఈరోజు 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. డబ్ల్యూహెచ్వి లో మాతో చేరండి"అనే మిగతా 2లో..



## 4 ఇసుక లారీలు పట్టివేత

**మహదేవపూర్ అక్టోబర్ 2 (జనంసాక్షి) :** మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఎల్ఎంటి రోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా పంకెన క్వారీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపివాటి యొక్క వేబిల్లులను తనిఖీ చేయగా నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నాయని అనుమానం వచ్చి ఎస్ఐ కుదురుపల్లి వద్ద ఇసుకతో కూడిన లారీలనుమిగతా 2లో.

# గాజర్ల అశోక్‌కు సముచిత స్థానం దక్కేనా..?

పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టింది.. అప్పటి నుండి పార్టీకోసం విశేష కృషి చేసిన గాజర్ల అశోక్ కు ఏదైనా ముఖ్యమైన పదవి వస్తుందని ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు..

**కార్పోరేషన్ పదవి, లేదా జిల్లా పార్టీ పగ్గాలు అందే అవకాశం..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు ఏదైనా రాష్ట్ర కార్పోరేషన్ పదవి లేదా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆయన సన్నిహితుల ద్వారా తెలుస్తోంది. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డికి తెలంగాణ ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగానే ఉంది. పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తున్న అశోక్ కు ఏదైనా కీలక పదవి ఇస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉండడంతో పార్టీలోని ముఖ్య నేతలు కూడా అశోక్ కు ఈ పదవి ఇప్పించాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అశోక్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తూనే, మరో వైపు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలు పార్టీకి ఎంతో అత్యవసరం కాబట్టి కీలకమైన పదవి అప్పగించాలని పార్టీ అధిష్టానం కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి..**

రేపూరి ప్రకాష్ రెడ్డికి పరకాల టికెట్ కేటాయించిన అధిష్టానం, అశోక్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యతను అధిష్టానం అప్పగించగా, భూపాలపల్లి, ములుగు, పరకాలతో పాటు వీలైనన్ని ప్రాంతాల్లో తిరిగి పార్టీని ముందుకు నడిపించారు. పార్టీ ఆదేశాల మేరకు అశోక్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సేవలను వినియోగించుకునే విధంగా కార్పొరేషన్ లేదా మరేదైనా రాష్ట్ర బాధ్యత లను అప్పగిస్తామని పీసీసీ ప్రతినిధులు, రేవంత్ రెడ్డి సన్నిహితులు అశోకు అప్పట్లో హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఈ సారి అశోక్ కు పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**అశోక్ అజ్ఞాత నేపథ్యం..**

నాటి పీపుల్స్ వార్ పార్టీ నుంచి ఇప్పటి మావోయిస్టు పార్టీకి అంకితమైన కుటుంబంగా గాజర్ల కుటుంబం పేరొందింది. వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల కనకమ్మ, మల్లయ్య దంపతులకు ఐదుగురు సంతానం కాగా, సారయ్య, రవి, అశోక్ ముగ్గురు సోదరులు విప్లవపంథాను ఎంచుకుని పీడిత వర్గాల కోసం అడవిబాట పట్టారు. 1994లో గాజర్ల అశోక్ ఉద్యమంలో చేరారు. రెండున్నర దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనారోగ్యం సమస్యలు ఎక్కువవడంతో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ గా పనిచేసిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతు 2016లో వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కొంతకాలం సాధారణ జీవనం గడిపిన ఆయన మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల అశోక్ స్వస్థలం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజా సంఘాలు, కమ్యూనిస్టులతో అశోక్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. దాదాపు నాలుగు అసెంబ్లీ స్థానాల్లో అశోక్ ప్రభావం చూపించి పార్టీని విజయతీరాలకు చేర్చారు.

## మట్కా నిర్వాహకులపై కేసు

**బేల, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** బేల గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు మట్కా ఆడిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు అట్టి ప్రదేశానికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా ఇద్దరు మట్క నిర్వాహకులు, మట్కా ఆడడానికి వచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై రాధిక తెలిపారు. ఆ వ్యక్తుల నుండి 5390 రూపాయలు మట్కా చిట్టిలను సీజ్ చేశామని పేర్కొన్నారు.

## పంచాయతీ సందర్శించిన డీపీవో




**బెల్లంపల్లి, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సందర్శించారు. పంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలోని వన నర్సరీని, కేజీబీవీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనంను, స్టాక్ ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ఎక్కడ కూడా ప్లాస్టిక్ బాటిల్స్, కవర్స్ లేకుండా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని చెప్పారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, మండల పంచాయతి అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్, సిబ్బంది ఉన్నారు.

## .4 ఇసుక లారీలు పట్టివేత

వే బ్రిడ్జి తూకం వేయగా 4 లారీలు నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఇసుకను కలిగి ఉన్నాయి. వెంటనే ఎస్ఐ అట్టి లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించొద్దు

- **బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత**



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి) :** కూరగాయల వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత సూచించారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా ప్రారంభించిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నూతన వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్లో వ్యాపారస్తులు వారికి కేటాయించిన స్థలంలో వాళ్లు అమ్ముకుంటున్నారని, బెల్లంపల్లి పట్టణంలోని నూతన బస్టాండ్ నుంచి కాంట చౌరస్తా వరకు ఉన్నటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో వారు వారి యొక్క షాప్ లో ముందున్నటువంటి డ్రైనేజ్ మీద ఎవరు కుడా అమ్మకాలు చేయరాదని అన్నారు. పండ్ల వ్యాపారులు, ఎవరైతే రోడ్లమీద ఇతర సామాగ్రి అమ్ముతున్నటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో బెల్లంపల్లి పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా వారికి కూడా నూతన కూరగాయల మార్కెట్ ముందు ఉన్న బంకర్ స్థలంలో వారికి కేటాయించబడుతుందని, ప్రతి ఒక్కరూ బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి కొరకు, అదేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆమె వెంట 19వ వార్డ్ గౌరవ కౌన్సెలర్ కొమ్ముల సురేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారస్తులు ఉన్నారు.

## ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు



**కడెం, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** కడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొమురం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... ఆయన పోరాటం మరువలేనిదాని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దయకమైన దాని, నిజాం కాలం లో కొమురం భీమ్ చేసిన పోరాటం మరియు జల్, జంగిల్ ,జమీన్ అనే నినాదం తో చేసిన పోరాటం మాటల్లో చెప్పేది కాదని, ఆయన స్ఫూర్తి మరువలేనిదని అన్నారు.ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్య దైవం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ,జిల్లా నాయకులు శాంతాన్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, ముస్కు రాజు, రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెంకల శ్రీనివాస్, రహీమ్, లక్ష్మన్, కమలాకర్, దుర్గం రాజేష్, వెంకటి, రాజేశ్వర్ ,లచ్చన్న, గంగన్న, బ్రహ్మ చారి గంగాధర్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



**ఖానాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సైదారావు, ఎస్సై గైక్వాడ్ రాహుల్ లతోపాటు సిబ్బంది విద్యార్థులకు ఆయుధాల నివినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, పోలీసు విధులు, చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో పోలీసు పాత్ర పై వివరించడంతోపాటు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అక్టోబర్ 21న ఎందుకు నిర్వహిస్తారో విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అడిగిన సందేహాలను సిఐ సైదారావు ఓపికగా నివృత్తి చేశారు . ఓపెన్ హౌస్ సందర్శించిన వారిలో పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటు సిబ్బంది ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్..



**బేల, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తులను నమ్మొద్దని,ఏ సమస్య వచ్చిన వెంటనే తమకు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి, తహసీల్దార్ కొట్నాక్ రఘునాథ్‌రావ్, ఎంపీడీవో మహేందర్, డిప్యూటీ తహ సిల్దార్ వామన్ రావు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్నదనీ, 40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు. చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని, తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్డ్ ట్రిప్ లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో ఎక్స్ప్లెయిన్ చేయడం జరుగుతుందని, ఇది ఒక మంచి ఎన్టైట్మెంట్‌గా వాలంటీర్స్ కి ఉపయోగపడుతుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండు రంగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు టూరిజం ఆఫీసర్ సూర్య కిరణ్ యోగ టీచర్ యోగి రాంబాబు,రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలో ఇస్త్రీ స్టూడెంట్స్, టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలోని జియాలజి స్టూడెంట్స్ ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ హైదరాబాద్ జెఎన్టియు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం వల్లే అవినీతి

- 24 న దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్
- ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్ కుమార్




**భూపాలపల్లి, అక్టోబర్ 22, (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్ష కార్యదర్శు లు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం వల్లనే అవినీతి పెరిగిపోయిందని, గత నాలుగు సంవత్సరాలు స్ట్రక్చర్ మీటింగ్లో జరగక అనేక కార్మిక సమస్యలు పరిష్కారానికి నోసుకోలేదని పేర్కొన్నారు. కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల వయసు 35 నుండి 40 సంవత్సరాల వరకు పెంచడం జరిగిందని, ఇప్పటివరకు ఎలాంటి సర్కులర్ ఇవ్వలేదని పేర్కొన్నారు. 35 సంవత్సరాల వయసు కలిగిన పెండింగ్ దరఖాస్తులు 400 ఉన్నాయని, మారుపేరు కు సంబంధించిన సమస్యల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరుగుతుందని అన్నారు. 2021 నుండి స్ట్రక్చర్ మీటింగ్లో జరగలేదని, క్యాడర్ స్కీన్ పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నామని మైనింగ్ స్టాఫ్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సింగరేణి అవినీతి అధికారులు రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి మనుగడ ప్రమాదకరంగా మారిందన్నారు. రాజకీయ నాయకు లు కార్మిక సంఘాలు అవినీతిని నిర్మూలించవలసిన బాధ్యత ఉందని అన్నారు. యాజమాన్య వైఫల్యం వాళ్లనే సింగరేణి మనుగడ ప్రమాదకరంగా మారిందన్నారు. కార్మికుల సొంతింటి కలనీరవేర్చే విధంగా అట్లాగే కొత్త మైన్స్ రావడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఈనెల 24న సింగరేణిలో దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో అవినీతిని నిర్మూలించి నూతన బావులను ఏర్పాటు చేసే విధంగా ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి

- తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్

**తొర్రూరు టౌన్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎంఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య,యాకన్న, వెంకట్రాం నరసయ్య, సోమన్న, శంకర్, వెంకన్న, రాజశేఖర్ ,శ్యామ్ బిక్షపతి, నరసమ్మ,చంద్రమ్, సుగుణమ్మ, రాములమ్మ, నాగలక్ష్మి,మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22 , ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండలో ఆటో డ్రైవర్ మారపాక విజయ్ మృతి చెందడం జరిగింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తాటికొండ లోని మృతుడు విజయ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మార పాక రవి, ఆకుల కుమార్, తాటికొండ సురేష్ కుమార్, కనకం గణేష్, మరపాక శీను( నందు), రామచంద్రు, జోజి, మారపాక ఎల్లస్వామి, అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22 , ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలో ఇటీవల14వ వార్డ్ లో మరణించిన టువంటి తాటికొండ అబ్రహం కుటుంబాన్ని మంగళ వారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ పరామర్శించి,కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఇల్లందుల రాజనారాయణతో పాటు రడపాక ఆరోగ్యం,సింగపురం కిట్టు,చింత మున్నా,గాదె అరుణ్, ఇల్లందుల రాజు, గట్టు చిరంజీవి, గట్టు వినయ్ తదిత రులు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే ఆందోళన వద్దు

- ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్



**ఏటూరునాగారం, అక్టోబర్ 22(జనంసాక్షి) :** మండల ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in)లో బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

**ఫోన్లు రికవరీ..**

మండలాల్లోని ఫోన్లు రికవరీ మిస్సింగ్ చోరీకి గురైన బాధితులు, బాధితుల మిస్సింగ్, చోరీలకు గురి అయిన ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఫోన్ లను ట్రేస్ చేసి రికవరీ చేసి గుర్తించి బాధితులకు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్ కె తాజుద్దీన్. బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల రూరల్ అక్టోబర్ 22 (జనం సాక్షి):** పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసి చైర్మన్ రాజిరెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , రాయపర్తి మాజీ యంటిసి పర్వం మల్లారెడ్డి , మరియు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు దాసరి బిక్షపతి, బుడిమె రాజయ్య, నల్లెల్ల కుమారస్వామి, బోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి-చంద్రమౌళి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, ఎం డి రజాక్ మరియు మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి,కదారి విజయ్, బోగం వినయ్ తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

## గర్భిణీలకు యోగ ధ్యానంపై అవగాహన కలిగించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 22 (జనం సాక్షి) :** ఆరోగ్యవంత మైన జీవనశైలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఆర్యజనని అధ్యక్షులు అనుపమ రెడ్డి అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ అభివృద్ధికి మంత్రిని కలిసిన ఆలయ కమిటీ



**కొత్తగూడ అక్టోబర్ 22 జనం సాక్షి :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో ఇటీవల వెలసిన సీతారాముల ఆలయ అభివృద్ధి కొరకు ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు అనంతరం సీతక్క కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

### ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య



**రేగొండ,(గణపురం) అక్టోబర్22 ( జనం సాక్షి)**జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చను న్న చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని గణ పురం మండల విద్యాధికారి ఊ రుగొండ ఉప్పలయ్య కోరారు. మంగళవారం గణపురం మండల విద్యావ నరుల కేంద్రం ఆవరణ లో చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ను జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. చెకుముకి పరీక్ష నవంబర్ 07న పాఠశాల స్థాయిలో, నవంబర్ 27న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిలో, డిసెంబరు 14, 15, 16 తేదీలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రతీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 చదువుతున్న విద్యార్థులు అంద రూ పరీక్షకు హాజరయ్యేలా సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామిఉపాధ్యాయులు ఉన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది

### నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట ( జనం సాక్షి)**
రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే లేదని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు మంగళవారం బచ్చన్నపేట మండలం చిన్న రాంచెర్ల ఐకెపి సెంటర్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని అందుకే మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు లక్షల రుణమాఫీ చేసింది అన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని అందుకే గత ప్రభుత్వాన్ని విస్మరించారని అన్నారు. రైతులు పండించిన పంటను దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోని అమ్మాలని తెలిపారు. తరుగు పేరుతో కటింగ్ లేకుండా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారం రెడ్డి. నిమ్మ కరుణాకర్ రెడ్డి.పిన్నింటి కావ్య శ్రీ.ఎడమల రామిరెడ్డి.మెల్లగా సిద్ధులు. మంత్రి ఐలయ్య ,కళ్లెం రమేష్ , బాబు గౌడ్ మండల నాయకులు అల్వాల ఎల్లయ్య, మహమ్మద్ కరుణాకర్ రెడ్డి ,ఎద్దు హరీష్ పాల్గొన్నారు

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

### డిఎస్పి సంపత్ రావు



**చిట్యాల అక్టోబర్ 22 (జనంసాక్షి)** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని డిఎస్పి సంపత్ రావు అన్నారు .మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పోలీసులు, వ్యాపారస్తుల సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను డిఎస్పి సంపత్ రావు ప్రారంభించారు . అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది తో సమానమని వాటి ఏర్పాటులో నేరాలు నియంత్రించవచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ముందుకు రావాలని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గ్రామా లలో గంజాయి, గుడుంబా, మత్తు పదార్థాలు విక్రయించినట్లయితే పోలీసులకు తెలపాలని, వారి పేరును గోప్యంగా ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, సెకండ్ ఎస్ఐ శాఖహాన్ ,ట్రైనీ ఎస్ఐలు మహేష్, రాజశేఖర్ పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## శివరాజ్ యాదవును సన్మానించిన పిడుగు రమేష్



**బచ్చన్నపేట ( జనం సాక్షి)** ఇటీవల కాలంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ బనుక శివరాజ్ యాదవును జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పిడుగు రమేష్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో ఉన్నతమైన పదవులు రావాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు

## ఎన్ వై కే- మై భారత్ ఆధ్వర్యంలోమాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



**నర్సంపేట అక్టోబర్ 22 (జనం సాక్షి)** మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ మరి యు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మరియు సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు

## బిఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ



**ఖానాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికలను పురస్కరించుకొని బి ఎల్ ఓ లకు తహసిల్దార్ శివరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటును నమోదు చేసుకునే విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలంటే తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటరు నమోదుకు కావలసిన ధ్రువ పత్రాలను వెంట తెచ్చుకుని బి ఎల్ ఓ లకు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ మంజుల, మండలంలోని బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## కోతులను నివారించాలని కమిషనర్ కు వినతి



**ఖానాపూర్ అక్టోబర్ 22 (జనంసాక్షి)**పట్టణంలో కోతుల బెడదను నివారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్, తాహసిల్దార్ లకు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం ఖానాపూర్ గ్రామ అభవృద్ధి కమిటీ సభ్యులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి నందిరామయ్య లు ఈ సందర్భంగా మాట్లాడారు. గత సోమవారం పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బొంగోని లక్ష్మీ కోతుల దాడిలో మృతి చెందిందని ఆమెకు పదిలక్షలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో కోతుల సంచారం విచ్చలవిడిగా పెరిగి ఎంతో మంది ప్రజలు గాయాల పాలవుతున్నారన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ తిమ్మాపూర్ శాఖ అధ్యక్షుడు బిసి రాజన్న, కొత్తపెల్లి సురేష్ కుమార్, కొండాడి గంగారావు, తోట సత్యం, సంజీవ రావు, జక్కుల బీరయ్య, అనిల్ రావు, ఎనగందుల రమణయ్య, రాజేశ్వర్ గౌడ్, శివేశ్వర్ గౌడ్, మహేశ్వర్ గౌడ్, కత్తి శేఖర్ గౌడ్, నరసయ్య, బుర్ర రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరుల త్యాగాలు అజరామరం



**బోథ్ అక్టోబర్ 22(జనంసాక్షి)**పోలీస్ అమరవీరుల త్యాగాలు అజరామరమని,అమరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లపుడూ అండగా ఉంటుంది అని బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు.మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పలు పాఠశాల,కళాశాల విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు.. అనంతరం విద్యార్థులకు పోలీసు స్టేషన్లో విధుల నిర్వహణ,తుపాకీ ఆయుధాలు ఎలా ఉపయోగిస్తారు అని వివరించారు..అలాగే ఎస్ఐ ప్రవీణ్ విద్యార్థులకు ఉన్నత చదువులు అభ్యసించి మరో తరానికి బాసట గా నిలవాలని,సమాజం లో జరిగే నేరాలను, అరికట్టేందుకు విద్యార్థి దశ నుండే మొదలు కావాలని సూచించారు..ఈ కార్యక్రమం లో ట్రైనీ ఎస్ఐ మధు కృష పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెల పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో జరిగే అంశాల మీద అవగాహన కల్పించడం కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఓపెన్ హౌస్ లో భాగంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్లో ఎలాంటి రికార్డులు ఉపయోగిస్తారు, ఎటువంటి నేరాలు నమోదవుతాయి, ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్లో ఉపయోగించే ఆయుధాల గురించి ఆవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం అనే విషయమై విద్యార్థులకు వారికి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెన్నెల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్, సత్యం, కానిస్టేబుల్ ప్రసాద్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఆదివాసి వీరుడు కొమరం భీమ్

◆ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 22 (జనంసాక్షి):** అంధకారపు అణచివేత పొరలను చీలుస్తూ ఉదయించిన ఆదివాసీ వీరుడు కొమురం బీమ్ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. నేడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ లోని తన ఛాంబర్‌లో మంత్రి సురేఖ కొమురం భీమ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తినిచ్చాడని మంత్రి సురేఖ తెలిపారు. కొమురం భీం ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సబ్బండ వర్గాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించేలా ప్రేరణనిచ్చాయని మంత్రి అన్నారు. కొమురం భీమ్ త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నది పై కొమురం భీమ్ పేరుతో ప్రాజెక్టును చేపట్టి, ఆయన త్యాగాలను గుర్తించిందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. కొమురం భీమ్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి, నియంతృత్వాన్ని తుదముట్టించి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కొమురం భీమ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22, (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానములో మంగళ వారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ,బంగారు పద్మాలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరిం చినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఎస్ మోహన్ బాబు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకు లు సౌమిత్రి రంగాచార్యులు,కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్,గాదె రాజ శేఖర్, కృష్ణ, మహేష్, వివిధ గ్రామాల నుండి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మడికొండ లోని రాజరాజేశ్వరి కళ్యాణ వేదికలో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. కాజీపేట్, మడికొండ, ధర్మసాగర్, ఎల్కతుర్తి, వేలేరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమి షనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్ , ఇన్స్ స్పెక్టర్లు కిషన్, పులిరమేష్,తో యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్‌ల పంపిణీ



**నడికూడ, అక్టోబర్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలోని విద్యార్థులకు మంగళవారం రోజున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్య ంలో పరీక్ష ఫ్యాడ్లను పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్‌లు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలకు సుమారుగా 120 పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారికే హనుమంతరావు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాలల చైర్మన్ తాళ్లపల్లి స్రవంతి ,ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ ,జయ ,శివ చేతన్ ,శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుభాని, జ్యోత్స్న ,శారద, శివకుమార్ ,అశోక్ లు పాల్గొన్నారు

# ఐటిఐ కళాశాలలో ఆకస్మిక తనికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక శిక్షణా కేంద్రం వర్కు షాపు నిర్మాణ పనులను పరిశీలించి, డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి అయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్కు షాపులో ఏర్పాటు చేయనున్న పరికరాలను పరిశీలించారు. పనులకు ప్రత్యామ్న యంగా పరికరాలు ఏర్పాటును పరిశీలించాలని.ప్రిన్సిపాల్ కు సూచించారు. ఎం ఎస్ ఆఫీస్, ఫిట్టర్ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. శిక్షణా కేంద్రంలోని సౌకర్యాలు, శిక్షణా విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శిక్షణలో పూర్తిస్థాయిలో మెలకువలు సాదించాలని సూచించారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును మెరుగుపర చుకోవాల పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులకు శిక్షణా కేంద్రంలో అందుతున్న సదుపాయాలను, నైపుణ్యాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టిందని, ఆధునిక శిక్షణా కేంద్రంలో 6 ట్రేడులల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇట్టి కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయుటకు అవకాశం ఉందని, మీ బంధు, మిత్రులకు తెలియచేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు, సాంకేతికతను మెరుగుపరచడంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఐటీఐ వెనుకభాగంలో నిర్మిస్తున్న వసతి భవనాన్ని పరిశీలించి అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆర్ఐకీ వినతిపత్రం అందజేస్తున్న ఏటూరు గ్రామ రైతులు



**కన్నాయిగూడెం, అక్టోబర్ 22 (జనంసాక్షి):** ములుగు జిల్లా రైతుకి రైతే శేత్రువుల వ్యవాహరిస్తున్నారు కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల పంట సేండ్లకు గత 40 సంవత్సరాల నుండి ఉంటున్న రోడ్డు మార్గాన్ని సింగారం గ్రామానికి చెందిన కౌలు రైతు తోటి రైతులకు దారి ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఏటూరు గ్రామ రైతులు తమ పంట చేనుకు వెళ్లేందుకు దారి ఇప్పించవలసిందిగా మంగళవారం రోజున ఎంఆర్ఓ కార్యాలయంలో రెవిన్యూ ఇన్సెపెక్టర్ గణేష్‌కి మరియు కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ స్వామికి రైతులు వినతి అందజేశారు దారి, ఇవ్వని ఎడాల తగిన చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, సీనియర్ అసిస్టెంట్ రవి, కానిస్టేబుల్ స్వామి, ప్రవీణ్‌లు ఏటూరు గ్రామ పంచాయతీ రైతులు తల్లాడి సురేష్, దేగల బాణయ్య, దేగల నాగేశ్వర రావు, పుట్ట రాజేష్,సుగ్గుల మహేష్, పింగిడి మహేష్, రామిశెట్టి రాజు,సుగ్గుల ప్రమోదర్, గావిడి నాగ్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## కేయూ ఉపకులపతిని కలిసిన ఉద్యోగ సంఘాల జాక్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డిని విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో ఉపకులపతిని మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉపకులపతిని కోరగా త్వరలో సంఘ నాయకులతో సమావేశమై ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని ఉపకులపతి హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అందరు మమేకం కావాలని కోరినట్లు తెలిపారు. ఉపకులపతిని కలిసిన వారిలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,రాయికంటి సురేష్ కుమార్,నాగుల శివప్రసాద్, సంగాల రాజమౌళి,డాక్టర్ అకునూరి సుదయ్య,కొడవటిగంటి దయాకర్,సంగాల సుధాకర్,సల్ల చేరాలు, బొచ్చు గోపి,మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలలో ప్రతిపక్షాలకు స్థానం కల్పించాలి



**బచ్చన్నపేట, (జనంసాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల్లో ప్రతిపక్ష పార్టీలకు అవకాశం కల్పించాలని సిపిఎం లింగంపల్లి గ్రామ కమిటీ గ్రామ పంచాయతీ సెక్రెటరీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెం రాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల్లో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించకుండా సొంత పార్టీ వారే వేసుకోవడంతో నిరుపేదలకు అర్హులకు అవకాశం లేకుండా పోతుందని ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీగానే మిగిలిపోతుందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు సముచిత స్థానం కల్పించి పేదలకు అందే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని గ్రామసభల ద్వారానే కమిటీలను ఎంపిక చేయాలని పార్టీలను గ్రామైక్య సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని కమిటీలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ. శాఖా కార్యదర్శి. బడంగలబలరాములు . పుట్టసిద్దయ్య. జంగపోచయ్య. తాడూరు నరసింహులు. అమరాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు




**చిట్యాల అక్టోబర్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఏవైఎస్ మండల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన కొమరం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవైఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ హాజరై కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. నిజాం నవాబ్ సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి విరోచితంగా పోరాడారని, ఆదివాసీల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన నాయకుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదేలు, నాయకులు శ్రీకాంత్, జెరిపోతుల ఓదెలు, నోముల శివకుమార్ ,అశోక్ ,సదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శనలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాల యం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్ ఆధ్వర్యంలో అమల వుతున్న అధిక సాంద్రత పత్తి సాగుపై, కేంద్రీ య పత్తి పరిశో ధన స్థానం, నాగపూర్ శాస్త్ర వేత్తలు డా.శరవన్, డా.హెూంరాజ బృందం అధిక సాంద్రతలో పత్తి సాగు విధానంపై వర్ధన్నపేట మండలంలోని చంద్రు తండా, పర్వతగిరి మండలంలో కొంకపాక, గీసుకొ ండ మండలంలో ఎలుకుర్తి హవేలీ, అనంతా రం, దామెర మండలంలో ముత్యాల పెల్లి, చింతపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయి ప్రదర్శనలు మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగుచేస్తే పంటకాలం త్వరగా పూర్తవుతు ందని, యాసంగిలో ఇతర పంటకూడా వేసు కోవచ్చని తెలిపారు. గులాబీ రంగు పురుగు ఉధృతి నుంచి పంటను కాపాడుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డా. రాజు తెలిపారు. ప్రస్తుతం పత్తి కాయ దశలో ఉన్న క్రమంలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా వరంగల్ జిల్లా వ్యవసా య అధికారి రవీందర్ రెడ్డి, గీసుకొండ మండల్ వ్యవసాయ విస్తరణ అధికారి స్మిత, నూజివీడు విత్తన సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ మురళీ, రాశి కంపెనీ ఆ.ర్బి. ఎం.ప్రదీప్, వేదా విత్తన సంస్థ ఎ.యం నార్సి ంగ్, ఏషియన్ అగ్రిటెక్ విత్తన సంస్థ ఆర్.ఎం చెన్నకేశవ, కె.వి.కె ఏం ప్రొఫెషనల్ హర్షరెడ్డి, సాయి, సుశ్రుత్ మరియు ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్స్ భార్యల నిరసన

- తమ భర్తలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారంటూ ఆవేదన
- పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 22 (జనంసాక్షి) :** వరంగల్ నగరంలోని మామ్నూర్ ఫోర్త్ బెటాలియన్ (టిఎస్ఎస్‌పి) కానిస్టేబుల్స్ భార్యలు ఖమ్మం ప్రధాన రహదారి రంగసా యిపేట గౌచర్ల క్రాస్ రోడ్ వద్ద మంగ ళవారం నిరసన తెలిపిన సంఘటన చోటు చేసుకుంది.సుమారు 25 నుంచి 35 మంది రిజర్వుడ్ కానిస్టేబుల్స్ భార్యలు, కుటుంబ సభ్యులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానిస్టేబుళ్లను వెట్టిసాకిరి చేపిస్తూ. కనీసం సెలవులు ఇవ్వకుండా. కుటుంబానికి దూరం చేస్తు న్నారని కన్నీరు మున్నేరుగా విలపించారు. రిజర్వ్ పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి విన్నవించారు. పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు.కొత్త డీజీ రావడంతోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్ రాజ్ నిరసన తెలుపుతున్న ప్రదేశానికి వచ్చి ఆయా కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి కమాండెంట్ ఆఫీస్ కు తరలించారు.అక్కడ వారితో ఆయన మాట్లాడినట్టు సమాచారం.ఇదిలా ఉండగా కానిస్టేబుల్స్ భార్యలు నిరసన తెలుపుతున్నారు అన్న విషయాన్ని గ్రహించిన పోలీసులు నిరసనను అడ్డుకునే ప్రయత్నం చేసేందుకు బందోబస్తు ఏర్పాటు చేశారు.అయినా కూడా ఫోర్త్ బెటాలియన్ నుండి ఆయా కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఒకరు ఒకరుగా ఆటోలలో గవిచర్ల క్రాస్ రోడ్ వద్దకు వచ్చి తమ నిరసనను ఆవేదనను తెలపడం జరిగింది.

## అనారోగ్యంతో మరణించిన అంబాల సువర్ణ కుటుంబాన్ని పరామర్శ



**భీమదేవరపల్లి, (జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో మంగళ వారం అనారోగ్యంతో ఇటీవల మరణించిన అంబాల సువర్ణ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,కంటే సుధాకర్, అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షులు అంబాల కుమారస్వామి, సీనియర్ అంబేద్కర్ నాయకులు మాడుగుల సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్‌కు డాక్టరేట్



**నర్సంపేట, అక్టోబర్ 22 (జనంసాక్షి):** అన్నామలై యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో తోటకూరి శ్రీలేఖ గౌడ్‌కు డాక్టరేట్‌ను అన్నామలై యూనివర్సిటీ అధికారులు 86 వ స్నాత కోత్సవంలో తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతులమీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం బొల్లికు ంట గ్రామానికి చెందిన తోటకూరి శ్రీలేఖ గౌడ్ కాకతీయ యూనివర్సి టీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పనిచేస్తున్న సోల్తి.కిరణ్ గౌడ్, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అందించిన ప్రోత్సాహంతో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గైడ్ డాక్టర్ ఎస్ విజయ భాను, అసోసియేట్ ప్రొఫెసర్ కో గైడ్ డాక్టర్ పొలాల నిరంజన్ రెడ్డి, ప్రొఫెసర్ సిఎస్‌సి కిట్స్ పర్యవే క్షణలో రియాక్టివ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ లు సెక్యూర్ ద క్లౌడ్ సిస్టం అనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేసి పరిశోధన గ్రంథంను సమర్పించారు. దీంతో ఆమెకు అన్నమలై యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ పట్టా తమిళనాడు గవర్నర్ సిహెచ్ రవి చేతుల మీదుగా ప్రధానం చేశారు. బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలే జీలో ప్రస్తుతం ఆమె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరే ట్‌ను అందుకున్న శ్రీలేఖ గౌడ్ కు కుటుంబ సభ్యులు, వాగ్దేవి కాలేజీ యజమాన్యం, తోటి అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, గ్రామస్తులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐ టెన్షన్ విద్యుత్ వైరు తెగి పడి కాడి ఎద్దు మృతి



**భీమదేవరపల్లి,అక్టోబర్ 22(జనంసాక్షి):** ఐ టెన్షన్ విద్యుత్ వారు తెగి పడి కాడి ఎద్దు మృతి చెందిన ఈ ఘటన, మండలంలోని గట్టు నర్సింగాపూర్‌కి చెందిన వేల్పుల రవీందర్ రైతుకు చెందిన కాడి యెడ్లను ములుకనూర్ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం సాయంత్రం కట్టేశాడు మంగళవారం తెల్లవారుజామున సదరు రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్ళగా కాడి ఎద్దు చనిపోయి ఉన్నట్లు గుర్తించాడు. రాత్రి సమయంలో హై టెన్షన్ వైరు తెగి ఎద్దు పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపారు.పక్కనే ఉన్న మరో ఎద్దు కు ప్రమాదం తప్పింది.కాగా ఎద్దు చనిపోయిన విష యాన్ని గమనించిన రైతు సమీపంలోని ట్రాన్స్ఫార్ ఆఫ్ చెసి విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు రైతు తెలిపారు.తన జీవన ఉపాధి కాడేడ్లతో నని ఎద్దు విలువ లక్ష వరకు ఉంటుందని అన్నారు. అధికారులు నాకు న్యాయం చేయాలని రైతు కోరాడు.

## తిమ్మంపేట బీసీ కాలనీలో వైద్య శిబిరం



**మంగపేట, అక్టోబర్22(జనంసాక్షి) :** మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిమ్మంపేట గ్రామం బిసి కాలనీలో మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్యల ఆదేశాల మేరకు తిమ్మంపేట పల్లె దావఖాన డాక్టర్ చందా మనోజ్ కుమార్, ఎంసిహెచ్ వైద్యుడు నాగ అన్వేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా సుమారు 60 మంది హాజరుకాగా అందులో 12 మందికి జ్వర లక్షణాలను గుర్తించి వారికి ఆర్డిటి ద్వారా రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి సాధారణ జ్వరం అని నిర్ధారణ కాగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు మనోజ్, నాగ అన్వేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శారద, హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం లలిత, ఎంసిహెచ్ స్టాఫ్ నర్స్ అమరావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపి సేవలు వచ్చే రోగులు సద్వినియోగపర్చుకోండి

- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్



నర్సంపేట,అక్టోబర్22(జనంసాక్షి): నూతనంగా ప్రారంభించిన నర్సం పేట గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (సర్వాపురం)కు ఓపికి వచ్చే రోగులు సద్వినియోగపరచుకోవాలని అదేవిధంగా ఆధార్ కార్డు నెం బరు తప్పకుండా తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహ న్ దాస్ . మంగళవారం తెలిపారు. ఈనెల 14 నుంచి కళాశాల యం దు ఓపి సేవలను ప్రారంభించినట్లు ఓపికి వచ్చే పేషంట్లు ల్యాబ్ టెసు ్టల కోసం రక్త, మూత్ర పరీక్షలకు వచ్చే రోగులు అందరూ తమ ఆధార్ కార్డు నెంబర్, ఏదైనా స్మార్ట్ ఫోన్ నెంబరు తీసుకురావాలని రిపోర్ట్ పంపడానికి కావాలనీ నెంబరు లేకుంటే రిపోర్టు పంపరాదని కాబట్టి పేషెంట్లు తప్పనిసరిగా ఆధార్ కార్డు నెంబరు తీసుకురావాలని కోరా రు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ రోజుకు 200 నుంచి 250 మంది పేషెంట్లు ఓపి సేవ లను వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఓ పి సేవలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అందుబాటులో ఉంటా యని సూచించారు. ప్రతి విభాగంలోనూ స్పెషలైజేషన్ డాక్టర్లు అందు బాటులో ఉన్నట్లు వారు ఆసుపత్రి నందు 9 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటారని తెలియజే శారు. అన్ని విభాగాలలో కలిపి మొత్తం కళాశాలలో 80 మంది డాక్టర్లు ఉన్నారని, ఒక్కొక్క డిపార్ట్మెంట్ నుండి ఒక డాక్టర్ రోజుకు 24 గంటలు హాస్పిటల్ నందు రోగులకు అందు బాటులో ఉంటారని పేర్కొన్నారు. ల్యా బ్ టెక్నీషి యన్లు మూడు షిఫ్టుల వారిగా హాస్పిటల్ నందు అన్నివేళలా అందుబా టులో ఉంటారని తెలి పారు. ప్రస్తుతానికి మెడికల్ కళాశాల నందు 45 మంది విద్యార్థులు ఉండగా వారికి క్లాసులు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రస్తుతానికి ఓపి సేవలు మాత్రమే కళాశాలందు అందిస్తు న్నామని ఎమర్జెన్సీ సర్వీస్ లను పాత ఆసుపత్రి నందు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రెండు మూడు నెలల్లోనే ఇన్ పేషెంట్ సర్వీస్ ను కూడా హాస్పిటల్ నందు అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**చిట్యాల, అక్టోబర్ 22 (జనంసాక్షి):** అంగన్వాడీ కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నైన్ పాక గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ సుభద్ర, సుజాత ,కరుణ ఏర్పాటు చేసిన గ్రోత్ మేళ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, సూపర్వైజర్ జయప్రద హాజరయ్యారు. పిల్లల ఎదుగుదలకు సమతుల ఆహారము తీసుకోవా లని వ్యక్తిగత శుభ్రత, త్రాగే నీరు, వ్యాధి నిరోధక టీకాలు సమయాను కూలంగా ఇవ్వాలని తల్లులకు పలు సలహాలు సూచనలు చేశారు .అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే చిన్న వయసులోనే పిల్లలకు ఇవ్వాల్సిన సమ తుల ఆహారము అం దజేయాలి. వ్యక్తిగత శుభ్రత, తాగే నీరు, వ్యాధి నిరోధక టీకా లు సమయానుకూ లంగా ఇవ్వాలన్నారు. పిల్లల్లో జనరల్ నాల ెడ్జ్ పెంపొందించే ఆటలు, కథలు, పాటలు, చిన్నచిన్న ఇంగ్లీష్ పదాలు చేయించాలని టీచర్ల కు సూచించారు .ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి, ఆశా వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

# అభయపై అత్యాచారం చేసి చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

## ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభ యపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా (కాంటా చౌరస్తా) వద్ద "బాబా సాహెబ్ అంబేద్కర్" విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. సిబిఐ, నిందితులను గుర్తించడంలో జాప్యాన్ని నిరసించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎఫ్టీయూ జాతీయ కమిటీ పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వ్యతిరేకంగా నిరసన తెలియజేశామన్నారు. అభయకు న్యాయం కోసం డబ్ల్యూడిజేడిఎఫ్ పిలుపుకు సంఘీభావంగా జాతీయ కమిటీ ప్రకటించిందని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాలకు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానక వాతావరణాన్ని దుర్మార్గులు సృష్టిస్తున్నారని అన్నారు. జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తాలాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తి లాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. అశ్లీల సాహిత్యం, బూతు సినిమాలను నిషేధించి యువతను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళల జోలికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చట్టాలలో ఉన్న లొసుగుల వల్ల నేరస్తులు తప్పించుకుంటున్నారని, కేంద్రం ప్రభుత్వంలో ఉన్న కొందరి అండదండలు ఇలాంటి వారికి అందుతున్నాయని, అది విచారకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు జి వెంకటి, ఎన్ కృష్ణవేణి, జి సునీత, దేవమ్మ, బుచ్చమ్మ, కుమార్, లక్ష్మి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# కొమురంభీం ఆశయ సాధనకు కృషి చేద్దాం.. డిసిసి అధ్యక్షులు కుచాడీ శ్రీహరి రావ్



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్22,జనంసాక్షి,,** జల్ జంగల్ జమీన్" నినాదం తో గిరి పుత్రుల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు,కొమురం భీం జయంతి పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని కొమరం భీమ్ విగ్రహానికి నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ మా ప్రాంతాన్ని మా రాజ్యాన్ని మేమే పాలించు కుంటాం,నాగరిక ప్రపంచానికి దూరంగా ఉన్న వ్యక్తి ,తమ హక్కుల కోసం,జాతి అభివృద్ధి కోసం, ఆనాటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి,ప్రాణాలను అర్పించిన యోధుడు కొమురం భీం గ అని ఆయన చేసిన త్యాగాలు,పోరాటాలను కొనియాడారు. ,స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ఆదివాసీ ల ఆరాధ్యదైవం కొమురం భీం గారి ఔనత్యాన్ని,ప్రపంచానికి తెలియచేసి,వారి జయంతిని,వర్ధంతిని, ఘనంగా నిర్వహించుకుం టున్నాం అన్నారు.ఆనాడు ఆయన ఏ హక్కుల కోసం అయితే పోరాటలు చేసాడో ,ఆయన ఆశయా లకు,మనంఅంతా వాటి సాధన కోసం కృషి చేయటం ద్వారానే నిజమైన నివాళులు అర్పించినవాళ్లం అవుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో..కమిషనర్ సి.వి.ఎన్ రాజు,కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీం రెడ్డి,దేవరకోట ఆలయ చైర్మన్ కొండా శ్రీనివాస్ ,నాయకులు సభ కలీం ,అతీక్ ,తదితరులు, పాల్గొన్నారు.

# కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని వినతి



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం బెల్లంపల్లి ఎమ్మార్వో ఎంసిపిఐయూ పార్టీ ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందజే శారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె, పట్టణాల సుందరీకరణ కోసం, పచ్చదనం కోసం నాటిన (రోడ్డుకు ఇరువైపులా, డివైడర్ మధ్యలో, పల్లె, ప్రకృతి వనాలలో ) కోనో కార్పస్ మొక్కల వల్ల లాభాల కంటే నష్టాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వృక్ష శాస్త్రవేత్తలు సైతం ఈమొక్క విషపు గాలులు వీస్తుందని, దీనివల్ల మానవాళికే కాకుండా, ప్రకృతికి కూడా నష్టం వాటిలుతుందన్నారు. ఈ చెట్ల వల్ల శ్వాసకోస వ్యాధులు, అలర్జీలతో, అనేక రక రకాల వ్యాధులు వస్తాయని, ఈ మొక్క వేళ్ళు భూముల్లో కొన్ని వందల మీటర్ల లోపలికి వెళ్తాయని దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటుకు పోతాయని, భూములోంచి ఉండే డ్రైనేజీ వ్యవస్థ గాని, పైపులైను గాని, అండర్ గ్రౌండ్ వైర్ సిస్టం కానీ, దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారన్నారు. జంతువులు కూడా నష్టపోతాయని నిపుణులు చెప్తున్నారన్నారు. ఇంతటి ప్రమాదకర మొక్కను తొలగించాలని, వీటి స్థానంలో ఇతర మొక్కలు నాటాలని డిమాండ్ చేశారు. కోనో కార్పస్ మొక్కలను తీసివేయకుంటే ఎంసిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**నేరాల ని యంత్రణకే కమ్యూ నిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వ హిస్తున్నట్లు తాండూర్ సీఐ కుమారస్వా మి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, మంచి ర్యాల్ డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాల మేరకు తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అసన్ మాడ గ్రామంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వహించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా డాక్యుమెంట్స్ , నెంబర్ ప్లేట్లు లేని వాహనా లపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా తాండూర్ సీఐ కుమారస్వామి అక్కడి గిరిజన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరు కూడా గ్రామాల్లో గంజాయి సేవించడం, అమ్మడం, పండించడం చట్టరీత్యా నేరమన్నారు. యువత ఎవరు కూడా గంజాయి బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సమస్యలను పోలీసులు దృష్టికి తీసుకురాగా వాటిని ఉన్నత అధికారులకు తెలియజేసి మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సీఐ తెలిపారు . గ్రామంలో అసాంఘిక శక్తులకు తావివ్వ వద్దని, కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే సంబంధిత పోలీసు వారికి పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి, డయల్ 100, షీ టీం గురించి, గుడుంబా గురించి, మోటార్ వెహికల్ చట్టం గురించి, మంత్ర తంత్రాల మూఢనమ్మకాలు గురించి, యువత చదువు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య, కన్నెపల్లి ఎస్సై గంగారం, భీమిని ఎస్సై విజయ్ కుమార్, సిబ్బంది రమేష్, వెంకన్న, అశ్విని, తులసిరాం, అశోక్, విజయ్ పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**బెల్ల ంపల్లి నియోజకవర్గంలోని రైల్వే సమస్యల పరిష్కారం కోసం మంగళవారం సికింద్రా బాద్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను ఎమ్మెల్యే గడ్డం వినోద్ మర్యాద పూర్వకంగా కలిశారు. బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పొడిగింపు, సింగరేణి, రామగిరి ట్రైన్ హాల్టింగ్ సౌకర్యం, మౌలిక సదుపాయాల గురించి మాట్లాడారు. దీనికి దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారులు డీఈ వామన మూర్తి, డీజీఎం విశాల్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఆసుపత్రిలోని రికా ర్డులను పరి శీలించారు. సిబ్బంది హాజరు పట్టికను సరి చూశారు. ఆసుపత్రిలోని పుర ుషుల, మహిళల వార్డుల్లో రోగులకు అందించే చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీ జరగాలని అన్నారు. సిజేరియన్ చేయవద్దని అన్నారు. రోగులకు భరోసా కల్పించేలా వైద్యం అందించాలని, ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి చేయండి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్22 ,జనంసాక్షి,,,** భా రతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు టార్గె ట్ ను గడువులోగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే, సభ్యత్వ ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్య క్షులు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో పట్టణ, మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సభ్యత్వ నమోదుపై బీజేపీ నాయ కులకు సూచనలు చేశారు.మండల శాఖ కు ఇచ్చిన టార్గెట్ అతిత్వరలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ మల్లికార్జున్ రెడ్డి,సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి కమల్ నయన్,అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్,పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29 వెంటనే రద్దు చేయాలని డిమాండ్

## లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్



**నేరడిగొండ అక్టోబర్22(జనంసాక్షి):**జీఓ నంబర్–29 వలన గ్రూప్–1 నోటిఫికేషన్ లో ఎస్సీ ఎస్టీ బీసీ లకు అన్యాయం చేస్తూ ఓసి లకు లబ్ది చేకూర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చారని గిరిజన లంబాడి ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. మంగళవారం రోజున జిల్లా లైవ్ అధ్యక్షులు మహేందర్ జధవ్ విలేకరులతో మాట్లాడుతూ ఓసి వర్గాలకు లబ్ది పొందెల 29 జీవోను తీసుకొచ్చి అణగారిన పిల్లల పొట్ట కొట్టడానికి తెరలేపారని ఈ జీవోలు రద్దు అయ్యే వరకు పోరాటాలే సరైన మార్గం అని అన్నారు .కాంగ్రెస్ పాలన వారి స్వప్రయోజనాలే పరమావాదిగా వారి సామాజిక వర్గానికి చెందిన అందరూ కలిసి తమ వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం జీవో తీసుకువచ్చరని,అనుమానం వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డల భవిష్యత్ మీద దెబ్బవేసిన రెడ్డి పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడని ఎస్సీ ఎస్టీ బీసీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎటుమాయం అయిపోయారు అని మండిపడ్డారు.వెంటనే జీవో నెంబర్ 29 రద్దు చేసి పాత జీవో ప్రకారమే గ్రూప్ 1 ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 29 రద్దు చేయానియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడతాయని,ఎస్సీ ఎస్టీ బీసీ మంత్రులు ఇప్పటికైనా నోరు మెదపాలని డిమాండ్ చేశారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## పెసరు విజయ చందర్ రెడ్డి



**పరకాల అక్టోబర్ 22 (జనం సాక్షి):–** తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున పరకాల రూరల్ మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రసాద్ విజయ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సం బంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగి స్తున్నదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగాఅమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోరే సురేష్, తండ కుమార స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర చక్ర పాణి, ఎదునూరి లింగయ్య,కాసగాని రాజ్ కుమార్,జన్ను లింగయ్య, కాసగాని సాయి కుమార్,. పుచ్చకాయల మల్లారెడ్డి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో ప్రాబెల్ విద్యార్థుల ప్రతిభ



**రేగొండ,(గణపురం) అక్టోబర్ 22 (జనం సాక్షి)** జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో గణపురం మండల కేంద్రంలోని ప్రాబెల్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు ఈ ప్రోగ్రాం లో జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు ప్రోబెల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ గౌడ్ డైరెక్టర్ జగన్ ఎల్ యాదగిరి గౌడ్ లు కన్సోలేషన్ బహుమతులను అందజేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏదీ వేస్ట్ కాదని ప్రతిదాన్ని ఏదో ఒక ప్రోడక్ట్ కి ఉపయోగించాలని వేస్ట్ తడి చెత్త పొడి చెత్త వంట రూమ్ లో వేరుచేసి దాన్ని తిరిగి కంపోస్ట్ ఎరువు గా ఉపయోగించుకోవచ్చని వాడిన వస్తువుల్ని మళ్ళీ వాడవచ్చని అన్నారు. తడి చెత్తను కంపోస్ ఏరువు గాను ప్లాస్టిక్ ని తిరిగి మళ్లీ న్యూ ప్లాస్టిక్ గా తయారు చేయవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి



**చిట్యాల అక్టోబర్ 22 (జనంసాక్షి)** ఉపాధ్యాయ ఉద్యోగులకు చెల్లించాల్సినటువంటి ఐదు డిఏలు, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని టి పి యు ఎస్ జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య అన్నారు.ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పి ఎస్ఎస్ పాఠశాలలో భోజన విరామ సమయంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల తమ సమస్యలు పరిష్కరించుకోవాలంటే టిపి యు ఎస్ బలపరిచిన అభ్యర్థినిని, ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కానుగుల రఘుపతి, గోపగాని భాస్కర్, గౌరవ అధ్యక్షులు శ్రీరామ్ రఘుపతి, మారబోయిన మహేందర్, ఎద్దుల మనోహర్ ,తోట సతీష్, సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మా సేవలను వినియోగించుకోండి

## టౌన్ సీఐ రమణమూర్తి



**నర్సంపేట అక్టోబర్ 22 (జనం సాక్షి)** జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ జా ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ఫ్లాగ్ డే సందర్భంగా మంగళవారం సాయంత్రము 5:00 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు. పాటలు పాడుతూ పట్టణ ప్రజలను ఉద్దేశించి టౌన్ సి ఏ రమణమూర్తి మాట్లాడుతూ . ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల్లో భాగస్వామ్యం అవుతూ. ఎప్పటికప్పుడు మా సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు కార్యక్రమానికి ఎస్సై,అరుణ్ ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ . తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, అక్టోబర్ 22, (జనం సాక్షి):** మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజిఎంఎస్ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు.సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టర్ త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు.పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పన నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహణను కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాలు కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారుఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్ కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహాసభను విజయవంతం చేయండి



**పరకాల అక్టోబర్ 22 (జనం సాక్షి):–**వరంగల్ జిల్లాలో ఈనెల 26న జరుగు మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎకు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం రోజునహనుమకొండ జిల్లా పరకాల మండలం కామరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిక్క శీను మాదిగ ఆధ్వర్యంలో ఏకు శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం గ్రూప్–1 గ్రూప్–2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలోకామిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బోర్ర రాజయ్య ,శ్రీపతి ఐలయ్య మాజీ వార్డ్ మెంబర్, జేరిపోతుల రాజు, తిక్క భద్రయ్య ,నాగయ్య , దిలీప్, రఘుపతి, యశ్వంత్ ,వినయ్, రాకేష్ మాదిగలు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# కల్లు గీతా కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
## గీతా కార్మికులకు కాటమయ్య రక్ష కిట్స్ అందజేత



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22, ( జనం సాక్షి ) :**కల్లు గీత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించి న కాటమయ్య రక్షకకిట్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గీతకార్మికులకు కిట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడు తూ కల్లు గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.చెట్టు పై నుంచి జారిపడిపోయి ప్రమాదాలబారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడ కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమ య్య రక్ష కవచం ఉపయోగపడుతుందని అన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందిస్తున్నామ ని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఈ వృత్తిలో ఎక్కువ మంది కొనసాగే విధంగా గౌడన్నలకు గ్రామాలవారి గా ట్రైనింగ్ ఇచ్చి సేఫ్టీ కిట్స్ అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ప్రజా ప్రభు త్వం అధికారం చేపట్టేసమయానికి ఆర్థికంగా రాష్ట్రం బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లఅప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి న అప్పులకు ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే18 వేల కోట్ల ఆదా యంలో 6వేలకోట్లు అప్పుల వడ్డీలకే ఖర్చుఅవుతుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడటం లేదన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన పదేళ్ళలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయం అంటే తప్పుడు నిర్వచనం వచ్చే విధంగా గతంలో ఉన్న పెద్ద లు వ్యవహరించారని ఎమ్మెల్యే ఆరోపించారు.కాంగ్రెస్ పాలనలో రాజకీయం అంటే అభివృద్ధి, సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారమనే కొత్త నిర్వచనంతో ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరి సహకారం ఉండాలని 52 మంది లబ్ది దారులకు 15లక్షల 44 వేలరూపాయల విలువగలముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, ఆర్డీవో డిఎస్ వెంకన్న, జనగామ జిల్లా అడిషనల్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్, స్టేషన్ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఉపాధ్య క్షుడు బెలిదె వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షు లు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గడ్డమీది సురేష్, నాయకుల, మారపాక వసంత్, జ్యోతిరెడ్డి, బొల్లు లక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వై కే- మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



**నర్సంపేట అక్టోబర్ 22 ( జనం సాక్షి)**మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మరియు సురేష్ లు మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, అధ్యాపక బృందం డాక్టర్ కే సత్యనారాయణ, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బి సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు లు పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేపించి కార్యక్రమాన్ని ముగించారు.

# పాత్రికేయుల సంక్షేమానికి "ఐజేయు"

**టీయుడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్**



**కొత్తగూడ అక్టోబర్ 22 జనంసాక్షి** :ఎన్నో ఏళ్లుగా నిర్ల క్ష్యానికి గురైన పాత్రికేయుల సంక్షేమం కొరకు మొదటి నుంచి ఐ జె యు అలుపెరగని పోరాటం చేస్తోందని ఐ జె యు కొత్తగూడ మండల అధ్యక్షులు సల్మాన్ పాషా అన్నారు. గత పాలకులు అప్పటి వారి అవసరాలను బట్టి పాత్రికేయులను వాడుకొని ఆతర్వాత విభజించు పాలించు తరహాలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం తో ఐజేయు నేతృత్వం లో టి యు డబ్ల్యూ ఐ జె యు, పలు దఫాలుగా జరిపిన చర్చలతో పాత్రికేయుల చిరకాల స్వప్నమైన ఇంటి స్థలాల విషయం ఒక కొలిక్కి వచ్చిందని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఐ జె యు ఆధ్వర్యం లో జరిగే ఆత్మీయ సమావేశం లో ఇళ్ల స్థలాల గురించి స్పష్టత రానున్నదని సల్మాన్ తెలిపారు. ఈ నేపథ్యంనే నేటినుంచి వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇంటి స్థలాల పక్కా ఇళ్ల నిర్మాణాలా గురించి ఐజేయు ఆధ్వర్యం లో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని సల్మాన్ తెలిపారు. జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను సల్మాన్ లాంచనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్,జంగాల వినయ్ కుమార్,శెట్టి పరుశురాం, మొహమ్మద్ అజ్మీర్,మండలఉపాఅధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసూ వెంకన్న, ముఖ్య సలాదారు సునీల్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ వర్మ, ఈక నరేష్, నాంపల్లి రాజు కుమార్,తాటి సుదర్శన్,ఏజాస్ అలీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి
## టీజీబీ జనరల్ మేనేజర్ సుధాకర్



**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ సుధాకర్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకు రికార్డులు పరిశీలించారు. అనంతరం నెన్నెల మండలం నందులపల్లి గ్రామానికి చెందిన పాకాల మల్లక్క అనారోగ్యంతో అకాల మరణం చెందింది. ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా 436 రూపాయలు బీమా చేయించడంతో ఆమె నామినికి మంజూరు అయిన రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బీమా పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహనా కల్పించడానికి కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకానికి బీమా చేయించుకోలేని వారు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది ఫణి విక్రమ్, భానుతేజ, ప్రకాష్, కొమురయ్య, పూర్ణ చందర్ రావు, సేని వెంకన్న, ఎస్కూరి రాజం పాల్గొన్నారు.

## బెల్లం తరలిస్తున్న వాహనం పట్టివేత



**సిర్పూర్ టి అక్టోబర్ 23 (జనం సాక్షి)** మండలంలోని వెంకట్రావు పేట్ వద్ద అక్రమంగా బెల్లం, ను తరలి స్తున్న ఐచర్ వాహనం మంగళవారం పోలీసులకు పట్టుబడింది. ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్ర నుంచి సిర్పూర్ టి మీదుగా బెల్లం, ను రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకొని (MH 40 CT 2503)గల వాహనాన్ని డ్రైవర్ను విచారించగా సుమారు 11 టన్నుల బెల్లం వాటి విలువ ఐదు లక్షల 50 వేల రూపాయలు ఉండొచ్చని తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రోగులకు పండ్లు పంపిణీ

**బెల్లంపల్లి, అక్టోబర్ 22, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. రాజన్న భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయకులు తోట శ్రీనివాస్, మల్లగౌడ్, తిరుపతి రెడ్డి, మంచర్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 22, ( జనం సాక్షి ) :**ఈనెల 26 న వరంగల్లో జరుగు మాదిగల ధర్మయుద్ధ మహాసభ సన్నక సదస్సు విజయవంతం చేయాలనిఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ కుమార్ మాది గ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గాదె శ్రీధర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మందకృష్ణ మాదిగ ఆదేశంమేరకు ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ కుమార్ మాది గ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటిసారి అమలు చేస్తామని అసెంబ్లీసాక్షిగా ప్రకటించి తెలంగాణ రాష్ట్రం లో 11062 ఉపాధ్యాయ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండానే భర్తీ చేసి మళ్లీ గ్రూప్ 1, గ్రూప్ 2 తదితర పదివేల పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండానే భర్తీ చేసే కుట్రలు మానుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి నిరసిస్తూ ఈనెల 26న వరంగల్లో జరుగు మాదిగల ధర్మయుద్ధ మహాసభ సన్నాక సద స్సుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చాడ ఏలియా మాదిగ,జిల్లా కార్య దర్శి మంద శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపా ధ్యక్షుడు గుర్రం అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి గుర్రం నవీన్ మాదిగ, మండల నాయకులు మేడ యాకస్వామి మాదిగ, జిల్లా దళిత నాయకులు సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పారపు భాస్కర్ నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**జనం సాక్షి అక్టోబర్ 22** రఘునాథపల్లి మండలంలోని శ్రీమన్నారాయణ పురం గ్రామంలో మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత భర్త నారాయణపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తిప్పారపు భాస్కర్ అనారోగ్యంతో మరణించగా రఘునాథపల్లి మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ మండల కో ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ శ్రీమన్నారాయణపురం లోని తిప్పారపు భాస్కర్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించి విషాదం వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దుబ్బక హరీష్ గౌడ్,AMC మాజీ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముక్క పర్శురాములు,జిల్లా నాయకులు కొర్ర రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్. PACS డైరెక్టర్ తూడి అంజయ్య.నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ తిప్పరపు రమ్య.గ్రామ యూత్ అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు దేవునూరి మల్లయ్య,రవి, నిడిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పరపు బాబూరావు,యూత్ నాయకులు ఎల శ్రీకాంత్ మల్లేష్,మహేం దర్,పర్శురాములు,అరుణ్, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**ధర్మసాగర్ 22 అక్టోబర్. (జనం సాక్షి ).** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని నల్గొండ- ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ బాలుర, బాలికల మరియు కేజీబీవీ ఉన్నత పాఠశాలలు , ధర్మసాగర్ జూనియర్ కళాశాల సందర్శి ంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలాగే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డి ఏ లను ప్రకటించాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకోవాలని ఈ సందర్భంగా నర్సిరెడ్డి గారు డిమాండ్ చేశారు. గత ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30% ఫిట్మెంట్ సాధనలో, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల సాధనకు, గత 11 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, అలాగే కేజీబీవీ ఉపాధ్యాయుల బదిలీలు జరగడానికి ఎంతో కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా నర్సిరెడ్డి గారు అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మిగతా సమస్యల పరిష్కారం కోసం తాను రాజీలేని పోరాటం చేస్తానని సందర్భంగా నర్సిరెడ్డి గారు అన్నారు. ఈ సమావేశంలో, ఈ సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మ ప్రకాష్ టీఎస్ పెం డెం బాధ్యులు సురేష్ ,గణేష్ , కిరణ్మయి ,మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.
- పత్తి విక్రయాల్లో సాంకేతికత..
- అందుబాటులోకి వాట్సాప్ నెంబర్. 88972 81111..




**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22(జనంసాక్షి) :** రెత్కులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం 2024 - 25 సంవత్సరానికి మార్కెట్ సీజన్ ఖరీఫ్ పత్తి మార్కెటింగ్ సీజన్ నందు సిసిఐ వారిచే ప్రతి కొనుగోలు చేయించుట గురించి జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెత్కుతులు పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాల కు తీసుకు రావాలని, ఇంటివద్ద నుండి తెచ్చేటప్పుడు పత్తిని ఆరబెట్టి తేవాలని సూచించారు. ఇట్టి సమావేశం నందు రైతు సోదరులు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర 7521 కి వారి పత్తిని సిసిఐ సెంటర్లలో అమ్ముకొనని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందగలరని కోరినారు. పత్తి విక్రయాల సమాచారం తెలుసుకు నేందుకు వీలుగా ఈ సీజన్లో మార్కెట్ అధికారులు సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంతో పత్తిని ఎక్కడ, ఎంత మొత్తం విక్రయించాలి, డబ్బులు ఎప్పుడు బ్యాంకులో జమ చేస్తారనే సమాచారం కోసం రైతులు ఇబ్బందులు పడేవారు. పత్తి క్రయవిక్రయాల్లో అక్రమా లను అరికట్టడంతో పాటు, రైతులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా వాట్సాప్ సేవలను అందుబాటు లోకి తెచ్చారు. రైతులు వాట్సాప్ నెంబరును నమోదు చేసుకొని 'హాయ్' అని సందేశం పంపడంతో పాటు తమ ఆధార్ కార్డు నమోదు చేస్తే కావాల్సిన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంది. పత్తి రైతులు 88972 81111 నెంబరును నమోదు చేసుకోండి. సిబ్బంది తేమ శాతం నిర్ధారణ పై క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన చేసుకొని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా వచ్చే 150 రోజుల పాటు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు సేకరణ పూర్తి స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం అవగాహన సదస్సు...

- జిల్లా పరిశ్రమల అధికారి కె. రమేష్.

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22(జనంసాక్షి) :** ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం పరిశ్రమలు మరియు సేవా రంగం యూనిట్లు స్థాపించు కోవాలనుకునే వారికోసం అవగాహన సదస్సు ఈనెల 23న బుధ వారం ఉదయం 10.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 50 లక్షల వరకు(20 లక్షలు సేవా రంగం, 50 లక్షలు తయారీ రంగం) బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుంది. అలాగే పది లక్షల పైబడిన ఉత్పత్తుల యూనిట్ లేదా ఐదు లక్షల పైబడిన సేవా యూనిట్ నెలకొల్పులకు అభ్యర్థులు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని తెలిపారు. ఈ పథకం క్రింద 5 లేదా 10 శాతం లబ్ధిదారుల వాటా కాగా 15% నుండి 35% రాయితీలు ఉంటాయి. పథకం వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అందుకోసం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ఓసి, మహిళలు, వికలాంగులు, మాజీ సైనిక ఉద్యోగులు, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అవగాహన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన పేర్కొన్నారు.



## మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌కు సన్మానం

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 22(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి జనగామ వ్యవసాయం మార్కెట్ కి వచ్చి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ని శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ యూత్ కాంగ్రెస్ లో పని చేసి చేసినవారికి సముచిత స్థానం కలుగుతుందని చెప్పడానికి నిదర్శనం జనగామ మార్కెట్ చైర్మన్. పదవి రావడం రానున్న రోజుల్లో కూడా స్థానిక సంస్థలలో మున్సిపాలిటీ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ నాయకులకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపునిచ్చి టికెట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో జనగామలో కూడా స్పోర్ట్స్ మరియు విద్యార్థులకు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), మార్కెట్ డైరెక్టర్లు బొట్ల నర్సింగరావు, శీలం కొండల్ ,బన్సీలాల్, నామాల శ్రీను, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి,జనగామ పట్టణ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, మచ్చ ప్రవీణ్, గాదెపాక ప్రసాద్ ,ఆజాం, కదారు ప్రవీణ్, గంగుల మల్లారెడ్డి ,గిరి మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు చెట్కూరి కమలాకర్ , ప్రకాష్ యాదవ్, అరవింద్, పవన్ రాజ్, రఘు, కుమార్ ,నవీన్ జనగామ మండల ముఖ్య నాయకులు కృష్ణ దూడల సిద్దయ్య గౌడ్, మరిగడి గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి అందుబాటులో ఉన్న జిల్లా యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం

**పరకాల అక్టోబర్ 22 (జనం సాక్షి):** బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి శనిగరపు రాజు అధ్యక్షతన జరుగగా ,ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం రాష్ట్ర కార్యదర్శులు దార్ల శివరాజు, కోశాధికారి నాయిని ప్రణయ్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లంపెల్లి సారయ్య ఉమ్మడి జిల్లా ఇంఛార్జీలు, జిల్లా అధ్యక్షులు, 12 నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 22 (జనం సాక్షి):** పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వొత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి గారు తెలియజేసారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిబిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతుల మంజూరు

- ఆక్యుపెన్సీ భవన అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు
- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 22 (జనంసాక్షి):** భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లు, భవన నిర్మాణాల అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, మడికొండ, ఎల్బీనగర్, దేశాయిపేట ప్రాంతాల్లో నిర్మిత ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్ర స్థాయిలో కొలతలు వేసి నిర్ధారణ జరిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరియైన ధృవ పత్రాలు నమోదు చేసిన కొలతలు క్షేత్ర స్థాయి లో కొలతలతో సరిపోతే అనుమతులు జారీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఎసిపి ఎర్నాడ్ సానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.